## అక్రమ మద్యం సరఫరాకు ఉపయోగించిన వాహనాలు బహిరంగ వేలం



ఎస్.ఈ.బి. సిఐ సురేష్ రెడ్డి

**పలమనేరు జూలై 15,(పెన్ పవర్)**:పలమనేరు ఎస్.ఈ.బీ ప్రొహిబిషన్ మరియు ఎక్సయిజ్ కేసులలో పట్టుబడిన వాహనాలను నేడు మంగళవారం బహిరంగ వేలం నిర్వహించ బడుననని సి.ఐ. సురేష్ రెడ్డి మరియు ఎస్.ఐ.దత్తాత్రేయలు తెలిపారు.పలమనేరు ఎస్.ఈ.బి. స్టేషన్ ఆవరణలో మధ్యాహ్నం నిర్వహించే వేలంపాటలో పాల్గొనే వ్యక్తులు నిర్దేశించిన డిపాజిట్ సొమ్మును చెల్లించి వేలంలో పాల్గొనవచ్చు నని అధికారులు వివరించారు.

పెన్ పవర్
రాయలసీమ
తిరుపతి । చిత్తూరు । అన్నమయ్య । వై.ఎస్.ఆర్ కడప । నంద్యాల । కర్నూలు । అనంతపురం

# విద్యుత్ ఘాతానికి మహిళ మృతి









- మూగజీవులపై జాలి చూపని కసాయిలు.
- విద్యుత్ ఘాతంతో ఒక వానరం రెండు కుక్కలు మృతి.
- మృతి చెందిన అసిఫా

**పలమనేరు జూలై 15,(పెన్ పవర్)**:నియోజకవర్గ పరిధిలోని వి.కోట మండలం యాలకల్లు గ్రామపంచాయతీ కప్పట్లబండలో విషాదం చోటు చేసుకుంది స్థానికుల కథనం మేరకు.. వి.కోటకు చెందిన సి.చక్రపాణి నాయుడుకు చెందిన మామిడితోటకు కంచ ఏర్పాటు చేసారు. ఆముళ్ల కంచకు విద్యుత్ సరఫరా ఇచ్చారు.ఆ మామిడి తోటకు ఎదురుగా అమెజాన్, అతని భార్య అసిఫా నివసిస్తున్నారు. ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు కూడా కలరు.ఈనేపథ్యంలో సోమవారం ఇంటి ముందు ఉన్న ముళ్ళ కంచకు పొరపాటున ఆమె చెయ్యి తగలడంతో అప్పుడు కరెంట్ సరఫరా ఉండడంతో అక్కడికక్కడే మృతి చెందారు.అంతే కాకుండా మరో వానరం, మరో రెండు కుక్కలు కూడా మృతి చెందాయి.ఇప్పుడు అక్కడ జరిగిన సంఘటనకు కుప్పం రెస్కో అధికారులు బాధ్యత తీసుకుంటారా లేక మామిడి తోట యజమాని బాధ్యత తీసుకుంటారా అని వారి బంధువులు ప్రశ్నిస్తున్నారు. కరెంట్ వ్యవసాయం కోసం ఇస్తే ఇలా మామిడి తోటకు వదలడం ఏమిటి ఇలా ఎంత మంది మనుషులను మరియు మూగాజీవాల ప్రాణాలు హరిస్తారని స్థానికులు కోపోద్రిక్తులయ్యారు. విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతులను పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ఏరియా తరలించారు కేసు ఆసుపత్రికి తరలించి, పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రెవెన్యూ సర్వే నెంబర్ 199లో
# 0.21సెంట్ల పరంబోకు భూమి దురాక్రమణ!

- పారిశ్రామికవేత్త కహోని కథలు తిప్పికొట్టాలి
- అంబేద్కర్ భవనానికి ఈస్థలం కేటాయించాలని విజ్ఞప్తి

**పలమనేరు జూలై 15,(పెన్ పవర్)**:చిత్తూరుజిల్లా నూతన కలెక్టర్ గారు...
ఏదో అనువుగాని స్థలాన్ని పంచాయతీకి ఎరగాచూపి,విలువైన స్థలాన్ని కొట్టేద్దామని స్థానిక పారిశ్రామికవేత్త ఈ ప్రభుత్వ స్థలం స్వాధీనం పరుచుకునే కుట్రలో భాగంలో వివరాలు ఇలా ఉన్నాయి..
చిత్తూరుజిల్లా పలమనేరు రూరల్ మండలం మేజర్ పంచాయతీ కొలమాసనపల్లి గ్రామ రహదారి పక్కనే సర్వే నంబర్ 199 లో 0.21 సెంట్ల భూమి కలదు. ఈ స్థలములో గతంలో ఒక పెద్దబావి ఉండేది, కోనేరు చుట్టూ ఏపుగా పెరిగిన బలమైన చింతవృక్షాలు,వెలగవృక్షాలు,తడిసి,వేప వృక్షాలు ఇలా వివిధ రకాల వృక్షాలు బలమైనవి ఉండేవి.
ఇది పూర్తిగా ప్రభుత్వ స్థలంలో ఉన్న పెద్దబావిని మట్టితో కప్పేసి, వృక్షాలను నరి కించి ఆస్థలాన్ని తామ స్వాధీనం పరచుకోవాలని,ఇదే గ్రామానికి చెందిన
రత్నాబయోటెక్ యజమాని ఇన్ని పనులు చేపట్టింది.
ఇందులో వాల్టా, రెవిన్యూ,అటవీచట్టాలను అతిక్రమించి, అన్యాయంగా ఈవిలువైన స్థలాన్ని, కబ్జా చేయాలని కోనేరును మట్టితో కప్పేసి చదును చేస్తుండగా స్థానికంగా ఉన్న పంచాయతీకే చెందిన పత్రికా విలేకరులు,సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పలమనేరు తాసిల్దార్ కుప్పు స్వామికి ఈవిషయాన్ని తెలియజేసి ఇదే భూమిని ఇంటి స్థలాలుగా జర్నలిస్టులకు ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారు.కానీ ఇప్పటివరకు ఆవిషయం తేల్చలేదు ఈ విషయమై గత కలెక్టర్ హరినారాయణ కు తెలియజేసి కట్టడి చేశారు.అలాగే ఇదే విషయంపై స్థానికంగా టిడిపి నాయకులు కొంతమంది అతిక్రమం, అన్యాయం,దురాక్రమణపై అడ్డుకట్ట వేయగా ఆపేశారు.తాను డబ్బుగల పారిశ్రామిక వేత్తగా విర్రవీగుతూ ఇలాంటి ప్రభుత్వ స్థలాలు ఖాళీగా ఉన్నవి పలుచోట్ల దురాక్రమించుకున్న కథనాలు కూడాఉన్నాయి. సుమారు కోట్లాది రూపాయలు విలువచేసే కోనేటి ప్రభుత్వ పరంబోకు స్థలాన్ని ప్రభుత్వ పరంగా ఉపయోగించు కోవాలని,లేకుంటే జర్నలిస్టులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని,యజమాని అనాలోచిత ఉపాయాలను స్థానికంగా టిడిపి నాయకులు అడ్డుకొని, ఆస్తులను కాపాడాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి. లేకుంటే దీనిపైన గట్టి పోరాటం కూడా చేస్తామని జర్నలిస్టు సంఘాలు పలమనేరు ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ టి.మునిరత్నం వైస్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, మోహన్, కార్యదర్శి శివకుమార్, ట్రెజరర్ సుబ్రమణ్యం, సహాయ కార్యదర్శి గజేంద్ర, హేమంత్ కుమార్, సురేష్ ఆధ్వర్యంలో పోరుబాట పట్టి అయినా పట్టాలు చేపడతామని జర్నలిస్టులు తీవ్రంగా హెచ్చరించారు.

